డీఎస్పీ తిరుపతిరావుకు సేవా పతకం

మహబూబాబాద్, జూన్ 23: మహబూబాబాద్ డీఎస్పీ ఎన్ తిరుపతి రావుకు సేవా పతకాన్ని రాష్ట్ర పోలీస్‌శాఖ ప్రకటించింది. ఎకనామిక్స్ అఫెన్సెస్ వింగ్ విభాగంలో పంద్రాగస్టు వేడుకల్లో డీఎస్పీకి పతకం అందిస్తారు. ప్రజల పక్షాన నిలబడి వారికి రక్షణ కల్పించే పోలీసుల శ్రమ వృథా కాదని తెలిపేందుకు ఈ సేవా పతకాలే ప్రత్యక్ష నిదర్శనం.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, వేమ్నూర్, నేతాజీ తండ గ్రామ కాపురస్తులగు శ్రీమతి జాటోతు కాంతమ్మ, భర్త: హరి, నివాసం: గ్రామము: వేమ్నూర్, నేతాజీ తండ, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 6399/2024, తేది: 07-06-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఉత్తర తండ (వేమ్నూర్) గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 6-98/2, (Assessment No. 869) గాగల RCC కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం: 232.22 చ.గ.లు సమము 194.16 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: గుగులోతు దస్రు గారి స్థలం, పడమర: గ్రామ పంచాయితి రోడ్డు, ఉత్తరం: బానోతు దస్రు గారి గృహము, దక్షిణం: గుగులోతు దస్రు గారి గృహము.
తేది: 23-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఏటిగడ్డ తండ గ్రామ కాపురస్తులగు శ్రీ గుగులోతు వీరన్న, తండ్రి: రాజ్యా, నివాసం: గ్రామము: ఏటిగడ్డ తండ, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 5926/2024, తేది: 30-05-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి నెం. 1-6-158/50/52/53 నకు సంబంధించిన ఖాళీ స్థల విస్తీర్ణం: 159.50 చ.గ.లు సమము 133.36 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: సోమ మాధవి గృహము, పడమర: దరిపెల్లి పద్మావతి గృహము, ఉత్తరం: నర్సంపేట పోవు రోడ్డు, దక్షిణం: భూక్య శాంతి గృహము.
తేది: 23-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, వేమ్నూర్, నేతాజీ తండ గ్రామ కాపురస్తులగు శ్రీమతి భూక్య సరిత, భర్త: రమేష్ కుమార్, నివాసం: గ్రామము: వేమ్నూర్, నేతాజీ తండ, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 6392/2024, తేది: 07-06-2024, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఉత్తర తండ, వేమ్నూర్ గ్రామ పంచాయితి పరిధిలోని ఇంటి నెం. 6-117/A, (Assessment No. 1359) నకు సంబంధించిన RCC పై కప్పు గల గృహ నిర్మిత విస్తీర్ణం: 197.33 చ.గ.లు సమము 165.00 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: G.P. రోడ్డు, పడమర: G.P. రోడ్డు, ఉత్తరం: భూక్య జగన్ గారి గృహం, దక్షిణం: జాటోత్ వెంకటయ్య గారి స్థలం.
తేది: 23-06-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

గోల్డ్ షాపులో చోరీ

3 కిలోల వెండి అపహరణ

మహబూబాబాద్ రూరల్, జూన్ 23: పట్టణంలోని శ్రీఅయ్యప్ప బంగారం షాపు లో చోరీ జరిగినట్లు బాధితుడు మాంలాల్ బన్సీలాల్ తెలిపాడు. శనివారం సాయం త్రం షాపునకు తాళం వేసి ఊరికి వెళ్లాడని, ఆదివారం వచ్చి చూసే సరికి దుకాణంలోని వెండి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారని, 3 కిలోల వెండి చోరీ చేసినట్లు పేర్కొన్నాడు. టౌన్ పోలీసులకు సమాచారమివ్వగా క్లూస్ టీం వచ్చి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

సునీల్(ఫైల్)

కేసముద్రం, జూన్ 23: మండల కేంద్రంలోని కిష్టాపురం కాలనీకి చెందిన కొంగరి సునీల్ (34) ఆదివారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపారు. సునీల్ వ్యక్తిగత కారణాల వల్ల జీవితంపై విరక్తితో మనస్తాపం చెంది సికింద్రాబాద్ -తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద లభించిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

డోర్నకల్, జూన్ 23: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన బంజర గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్ విజయలక్ష్మి (53)కి ఇద్దరు కుమారులు. రెండో కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి తనను సరిగా చూడడం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఈ విషయంపై శ్రీకాంత్‌రెడ్డి, కోడలు నాగమణి గొడవ పడింది. దీంతో మనస్తాపానికి గురైన విజయలక్ష్మి ఈ నెల 21న గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి పెద్ద కుమారుడు మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బెల్లం, పటిక పట్టివేత

పెద్దవంగర, జూన్ 23 : మండలంలోని లోట్లబండ తండాలో ఓ ఇంట్లో నిల్వ ఉన్న 32 బస్తాల బెల్లం, బస్తా పటికను ఎస్సై బీ మహేశ్, పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పట్టుబడిన బెల్లం, పటిక వివరాలను పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి ఉన్నతాధికారుల సమక్షంలో వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

కవులకు ఘన సన్మానం

తొర్రూరు, జూన్ 23: తొర్రూరు పట్టణానికి చెందిన కవులు కస్తూరి పులేందర్, ఇమ్మడి రాంబాబును హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం సన్మానించారు. తెలుగు కవితా వైభ వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలుగు అభివృద్ధి సమితి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో వీరిని తెలుగు అభివృద్ధి సమితి అధ్యక్షుడు మేక రవీంద్ర, ప్రధాన కార్యదర్శి దాసోజు పద్మ, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టీ గౌరీశంకర్ సన్మానించారు. రామకృష్ణ, చంద్రమౌళి, మూర్తి శ్రీదేవి, నాగేశ్వరం శంకర్, కామేశ్వరరావు, నరేశ్‌ఆచార్యులు పాల్గొన్నారు.

రేపు స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు

పెద్దవంగర/ చిన్నగూడూరు, జూన్ 23: స్పోర్ట్స్ స్కూల్‌లో నాల్గవ తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 25న మండల స్థాయి ఎంపికలు పెద్దవంగరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు బీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో బీ పూల్‌చంద్ తెలిపారు. 2015 సెప్టెంబర్ ఒకటి నుంచి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారికి మాత్రమే మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపికలు ఉంటాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు జక్కి నాగేశ్వర్, సునీత, వనీతను సంప్రదించాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 29న జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు.

ఉన్నట్టా.. లేనట్టా..?

- ఉచిత చేపపిల్లల పంపిణీపై నీలినీడలు
- ఇప్పటికే పూర్తి కావాల్సిన టెండర్లు
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు
- జీవనోపాధి కోల్పోతామని మత్స్యకారుల్లో ఆందోళన
- కేసీఆర్ ప్రభుత్వంలో తోడ్పాటు అందించేందుకు చేపపిల్లల పంపిణీ..

బయ్యారం, జూన్ 23: ఉచిత చేప పిల్లల పంపిణీపై నీలినీడలు కమ్ముకున్నాయి. మత్స్య కారులకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ పథకాన్ని 2016లో ప్రారంభించింది. అప్పటి నుంచి ఎనిమిదేండ్ల పాటు ఈ పథకం నిర్విరామంగా కొనసాగడంతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయి. అయితే, ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఉచిత చేప పిల్లల పంపిణీపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన నెలకొన్నది. ప్రతి ఏటా జూన్ వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా అధికారులు చేప పిల్లల పంపిణీ కోసం ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యేవారు. కానీ, ఈ ఏడాది ప్రభుత్వం నుంచి వారికి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఉంటుందా? ఉండదా? అనే సందేహాలను మత్స్యకారులు వ్యక్తం చేస్తున్నారు. చేప పిల్లల పంపిణీ లేకుంటే తమకు ఆర్థిక ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. గతేడాది జిల్లాలోని 1,223 చెరువుల్లో 4.21 కోట్ల చేప పిల్లలను వదలగా 19,806 టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. మొత్తం 201 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 14,931 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా ఉపాధి పొందగా, వేలాది మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతున్నారు. అదేవిధంగా చేప పిల్లల విత్తన ఉత్పత్తి కోసం 19 కేంద్రాలు(ఫిష్ ఫాండ్‌లు) ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ చేపపిల్లల పంపిణీ పథకం లేకుంటే అవి కూడా నిరుపయోగంగా మారి జీవనోపాధి దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మళ్లీ మునుపటి రోజులు..?

ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం లేకుంటే మళ్లీ మునుపటి రోజులు వస్తాయని సందేహాలు ప్రజలు, మత్స్యకారుల్లో వ్యక్తమవుతున్నాయి. పదేండ్ల క్రితం చేపలు తినాలంటే ఆంధ్రా ప్రాంతంలోని కైకలూరు, తెనాలి, రాజమండ్రి, భీమవరం నుంచి వచ్చే చేపల కోసం ఎదురు చేసేవాళ్లం. కానీ కేసీఆర్ ప్రభుత్వం మత్స్య సంపదను ప్రోత్సహించడంతో రాష్ట్రంలో మత్స్య సంపద వృద్ధి చెంది చేపలు విరివిగా దొరుకుతున్నాయి. ధరలు కూడా అందుబాటులోకి వచ్చి ఇతర ప్రాంతాలకు సైతం ఎగుమతి చేసే పరిస్థితి వచ్చింది. ఈ క్రమంలో ఉచిత చేప పిల్లల పంపిణీని నిలిపివేస్తే మత్స్యకారుల జీవనోపాధి దెబ్బ తినడంతో పాటు పేద, మధ్య తరగతి కుటుంబాలపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి.

ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదు

చేప పిల్లల టెండర్ల ప్రక్రియపై మత్స్యశాఖ కమిషరేట్ నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. జిల్లాలో సుమారు 1,223 చెరువులు, కుంటలు చేపపిల్లల పంపిణీకి అనువుగా ఉన్నాయి. ప్రతి ఏటా ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాం. గతేడాది జిల్లాలో 19,806 టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. ప్రభుత్వానికి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి పంపించాం. సర్కారు నుంచి ఆదేశాలు రాగానే టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తాం.

-ఏ నాగమణి, జిల్లా మత్స్య శాఖ అధికారి

ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

చేప పిల్లల పంపిణీ విషయంపై ప్రభుత్వం త్వరగా స్పష్టత ఇవ్వాలి. సకాలంలో ప్రక్రియ ప్రారంభిస్తేనే చేప పిల్లల పంపిణీ, ఉత్పత్తి సజావుగా జరుగుతుంది. గత కేసీఆర్ ప్రభుత్వం తోడ్పాటు అం దించడంతో జీవనోపాధి లభించి మత్స్య సంపద పెంపొందింది. ప్రస్తుత సర్కారు కూడా తోడ్పాటు అందించాలి. *-కే రమేశ్ ముదిరాజ్ (మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్, మహబూబాబాద్ జిల్లా*

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అన్ని పథకాలు అమలు చేస్తాం

మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్, జూన్ 23: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని పథకాలను అమలు చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి 48 గంటలు కాకముందే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రజల ఆరోగ్యాలకు భరోసాగా ప్రభుత్వం తరపున రూ.10లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాలపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకాలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు. కార్పొరేట్ దవాఖానలకు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మితే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాక, రైతులు నష్టపోయిన సొమ్మును రికవరీ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. విపత్తులతో రైతులకు పంట నష్టం జరిగితే పరిహారం చెల్లించడంతో పాటు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా సరారు కృషి చేస్తుందన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల వరకు ఏకకాలంలో మాఫీ చేస్తుందని వివరించారు. సమావేశంలో రాష్ట్ర అధికారి ప్రతినిధి చుక్కల ఉదయచందర్, నాయకులు జిన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్, ఖలీల్, భూక్యా శ్రీను, సురేశ్‌నాయుడు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కేసముద్రం: మండలంలోని సబ్‌స్టేషన్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ వెంకన్న ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించారు. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్‌రెడ్డి, రావుల మురళి, బండారు దయాకర్, కే సతీశ్, పీ నాగరాజు, ఏ గణేశ్, పీ వెంకట్‌రెడ్డి, టీ సుధాకర్, ఎం సాంబయ్య ఉన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధిద్దాం

గూడూరు, జూన్23: దేశ సమగ్రత కోసం సేవలందించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు గుండెబోయిన మల్లేశ్ అన్నారు. ఆదివారం జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేర్గు మల్లయ్య, పడాల నాగరాజు, శ్రీశైలం, జీ నాగరాజు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా అదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మరాపు వెంకన్న, మండల అధ్యక్షుడు గుండగాని భరత్, శ్రీరాగిని, శ్రీలక్ష్మి, శోభన్, సురేశ్, సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్, మధుకర్‌రెడ్డి, రమణశర్మ, వెంకట్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శంకర్‌నాయక్

లక్ష్మణ్‌నాయక్ సేవలు మరువలేనివి

ఇనుగుర్తి, జూన్ 23: మండలంలోని చిన్ననాగారం బీఆర్ఎస్ ఎంపీటీసీ గుగులోత్ లక్ష్మణ్‌నాయక్ సేవలు మరువలేనివని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన లక్ష్మణ్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మంచి మనసున్న నాయకుడు లక్ష్మణ్‌నాయక్ రెండు పర్యాయాలు ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి సేవలందించారన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కే విజయ్‌యాదవ్, బీ బాలాజీ, బైరు కొమురయ్య, భద్రయ్య, లచ్చునాయక్, చెడుపాక యాకూబ్, వెంకన్న, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసానికి పలకల పంపిణీ

తొర్రూరు, జూన్ 23: వందేమాతరం ఫౌండేషన్ పదేళ్లుగా బడిబాట సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నదని వీఎంఫ్ డైరెక్టర్ రవీంద్ర అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కూడా బాసర నుంచి పూజ చేసిన పలకలు, ప్రసాదాలు, కుంకుమను వెయ్యి పాఠశాలలకు చేర్చడానికి సన్నద్ధం చేశామన్నారు. బడిలో చేరిన వారికి పలకలు ప్రసాదాలు అందించి అక్షరాభ్యాసం చేయించడానికి ఉపాధ్యాయులకు వాటిని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు తొర్రూరులోని నితిన్ భవన్‌లో పలకలను ఈ నెల 26వరకు తీసుకెళ్లాలని సూచించారు. రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు యాదాద్రి, భువనగిరి, కొత్తగూడం, భద్రాద్రి జిల్లాల ఉపాధ్యాయులకు పలకలు, ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పలకలు కావాల్సిన ఉపాధ్యాయులు 91771 48158 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వం లేబర్ కోడ్‌లను వ్యతిరేకించాలి

ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మహబూబాబాద్ రూరల్, జూన్ 23: నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించి వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ముదిరాజ్ భవనంలో రాష్ట్ర అధ్యక్షుడు జీ అనురాధ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. భారత దేశంలో 80 కోట్ల మంది కార్మికులు వివిధ కంపెనీల్లో పని చేస్తున్నారని, ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా కార్మిక చట్టాలను కేంద్రం తీసుకొచ్చిందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఈ లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయమని సీఎం తీర్మానం చేయాలన్నారు. సమ్మె చేసే హక్కు, యూనియన్ పెట్టకుండా, బోనస్ లేకుండా లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సీతారామయ్య, రాసుద్దీన్, శ్రీధర్, శివబాబు, వీరభద్రం, నాగరాజు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సక్రు

కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలి

గార్ల, జూన్ 23: చంద్ర కృష్ణమూర్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ సక్రు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో కృష్ణమూర్తి సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు. భద్రాజీ, మంగీలాల్, మనోహర్, మంగయ్య, శ్రీను, సక్రు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను దురాచారాలకు దూరంగా ఉంచాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 23: పిల్లలను దురాచారాలకు దూరంగా ఉంచాలని జూనియర్ సివిల్ జడ్జి మౌనిక అన్నారు. ఆదివారం మండల శివారులోని ముత్యాలమ్మగూడెం ఆశ్రమ పాఠశాలలో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొందరు స్వార్థపరులు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో విద్యార్థులను పాత్రదారులుగా చేస్తున్నట్లు తెలిపారు. వారు వాటికి బానిసలై అవి అందని సమయంలో అనేక నేరాలకు పాల్పడుతున్